ఏఐవైఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ

విశాలాంధ్ర-నరసన్నపేట : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)-2024 క్యాలండర్‌ను శనివారం సి.ఐ, బి.ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సి.ఐ, ప్రసాదరావు మాట్లాడుతూ నేటి యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు గురి కాకుండా ఏఐవైఎఫ్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, వై.సింహాచలం, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

108లో ఆడ బిడ్డ జననం

విశాలాంధ్ర-మందస : మండలం సవరతులగాం గ్రామానికి చెందిన యర్ర సబితా రెండో కాన్పు పురిటినొప్పులు రావడంతో స్థానిక ఆశా కార్యకర్త 108కు సమాచారం అందించారు. వారు స్పందించి హుటాహుటిన చేరుకొని గర్భిణీని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నారని, హరిపురం ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ చేశామని 108 సిబ్బంది ఇఎంటి ఉప్పాడ గోపాలక్రిష్ణ, పైలట్ వాయిపల్లి మురళీమోహనరావు తెలిపారు.

సర్వే చేసిన చెరువులను జెడీ డీఈ అండ్ ఎస్ పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : మండలం నగరికటకం గ్రామంలో రెవెన్యూ సిబ్బంది ఇటీవల చెరువులను సర్వే చేసి ఆన్లైన్ చేయడం జరిగింది. వీటిని పరిశీలించడానికి విజయవాడ నుండి ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ జెడీ డీఈ అండ్ ఎస్ ఎల్.కోదండరావు విచ్చేశారు. ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి చెరువులను పరిశీలించి పలు సూచనలు చేశారు. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా ఉండాలని, పంట పొలాలకు ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. ఏఎస్‌వో, వీఆర్‌వో పాల్గొన్నారు.

సిరిపురం పరామర్శ

విశాలాంధ్ర-కొత్తూరు... మండలం కడుం గ్రామంలో ఇటీవల మృతిచెందిన బూరాడ లక్ష్మీనారాయణ కుటుంబాన్ని శనివారం విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వర్‌రావు పరామర్శించారు. దివంగత నేత లక్ష్మి నారాయణ చిత్ర పట్టానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. సిరిపురం వెంట కడుం మాజీ సర్పంచ్ వలరౌతు ధర్మారావు, బూరాడ ప్రసాద్, రామారావు, బూరాడ వరహాలు తదితరులున్నారు.

నమూనా మోడల్ పేపర్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి : ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు తలసముద్రం సూర్యం ఆధ్వర్యంలో టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ వివి నాగేశ్వరరావు చేతులమీదుగా ఇంటర్ విద్యార్థులకు జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ నమూనా మోడల్ పేపర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈ నమూనా పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, పోటీ పరీక్షలు అంటే భయం పోతుందని, ఇలాంటి నమూనా పరీక్షలు విద్యార్థులు రాయడం వలన వారిలో ఒక ధైర్యం వస్తుందని, తద్వారా వారు అనుకున్నా లక్ష్యానికి చేరగలరని, మనప్రాంతంలో ఈపరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విష్ణు మూర్తి, మన్మధ రావు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు విరాళం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సోంపేటలో చేపడుతున్న సులభ్ కాంప్లెక్స్, స్వర్గధామం, శ్రీరామ కళ్యాణ మండపం, ఉద్దానం మెడికల్ సెంటర్ నిర్మాణ పనులకు తన వంతుగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పైడిశెట్టి దినేష్ 3 లక్షల రూపాయలను రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావుకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.వి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సమాన పనికి సమాన వేతనం ఇచ్చి, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, లేనియెడల మున్సిపల్ సమ్మెను ఉధృతం చేస్తామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర జేఏసీ కన్వీనర్ పి.సుబ్బారాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 4వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ పెరుగున్న ధరలకు అనుగుణంగా జీతం 26వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఎప్పుడో చెప్పిందని, అయినా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలతో కాలయాపన చేయడం సరికాదన్నారు. అలాగే పెండింగ్ సరెండర్ లీవులు చెల్లించాలని, ఇంక్రిమెంట్లు త్వరగా పూర్తిచేయాలని, డి.ఏ., ఏరియర్స్ బకాయిలు చెల్లించాలని, జీపిఎఫ్ ఖాతాలు తెరవాలని, 11వ పీఆర్సీ ప్రకారం జీతాలు ఇచ్చి, హెల్త్ అలవెన్సు ఇవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల అన్నిసంఘాలతో సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. క్లాప్ డ్రైవర్లకు 18,500 జీతాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, నగర కార్యదర్శి డోల శంకరరావు, సంఘ నాయకులు ఎం.రాఘవ, జె.గురుమూర్తి, కె.వేణుగోపాల్, ఎస్. పార్థసారథి, ఎ.శంకర్, ఇందిరా, డి.రవణ, కె.తిరుమల, మణి, రామచంద్ర, గణేష్, తారక, బుగిలమ్మ, లలిత, సీతమ్మ, లక్ష్మీ, ఏ.రవణ, కిరణ్, రసూల్, ఇందు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 కోట్లకుపైగా శిష్టకరణ కులానికి వైసీపీ చేయూత..!

శిష్టకరణ రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ

విశాలాంధ్ర-నరసన్నపేట : ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పలు పధకాల ద్వారా శిష్టకరణ లబ్ధిదారులకు సుమారు రూ.50కోట్లకు పైగా సహాయ మందించారని శిష్టకరణ రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్దమొత్తంలో శిష్టకరణ కులానికి సహాయం అందించలేదని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 800కుటుంబాలకు ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్యల సహకారంతో ప్రతీ శిష్టకరణ కులస్తునికి అనేక పథకాల ద్వారా ప్రయోజనం పొందారన్నారు. నరసన్నపేట సమీపంలో జగనన్న కాలనీలో సుమారు 50 మంది శిష్టకరణ కులస్థులున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, సదాశివుని ప్రభాకరరావు, వార్డ్ మెంబర్, రఘుపాత్రుని శ్రీధర్, సంఘం ప్రధాన కార్యదర్శి, అంపలాం వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో నెం-6(ఎన్ఎన్పీటి) విలేకరులతో మాట్లాడుతున్న సదాశివుని కృష్ణ

సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టిస్తున్న జగన్

- టిడిపి రాష్ట్ర బిసి సాధికారిక కన్వీనర్ గోవిందరాజులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : సంక్షేమం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో తీవ్ర సంక్షోభం సృష్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర బిసి సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం కోటబొమ్మాళిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోవిందరాజులు మాట్లాడుతూ జగన్ సంక్షేమం పేరుతో భవిష్యత్ ను అంధకారం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఒంటి కాలి పై నిలబెట్టిన సంక్షేమ పధకాలను జగన్ కాళ్లు విరగొట్టి కట్లు కడుతున్నారని ఎద్దేవా చేసారు. జగన్ ప్రభుత్వం రూ. 75 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని అన్నారు. తేదేపా పాలనలో 34 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను 10 శాతానికి కుదించి రాజ్యాంగ బద్దంగా వచ్చిన 16,800 రాజకీయ పదవులను బీసీ సామాజిక వర్గానికి దక్కకుండా చేసిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. 56 బీసీ కార్పొరేషన్లకు విధులు, నిధులు, కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన విదేశీ విద్య, ప్రోత్సాహం పథకాలను రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు పిల్లలకు అందని ద్రాక్షగా చేశారని, చంద్రబాబు హయాంలో బడుగు, బలహీన వర్గాల వారిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లుగా చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారినే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి హబ్‌గా మార్చేశారని, గంజాయి కేసుల్లో ఇరుకుంటున్న వారు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలేనని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రాష్ట్ర దుస్థితి ఎలా ఉంటుందో ప్రజాలంతా ఆలోచించు కోవాలని అన్నారు. తక్షణమే బీసీ సామాజిక వర్గం పై కక్ష సాధింపులు మానుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు సరి చూడాల్సి వస్తుందని గోవిందరాజులు హెచ్చరించారు.

రాష్టస్థాయి యువజనోత్సవాలకు ఉన్నతి డాన్స్ అకాడమీ

విశాలాంధ్ర-కవిటి: యువజన సర్వీసుల శాఖ, సాంస్కృతిక శాఖ నిర్వహించే రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు కవిటికి చెందిన ఉన్నతి డాన్స్ అకాడమీ జానపద నృత్యం విభాగంలో ఎంపికైనట్లు ఉన్నతి డాన్స్ అకాడమీ సభ్యులు, డైరెక్టర్లు పి.బి.ఎల్.కే.ప్రసాద్, శర్మ తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఉన్నతి డాన్స్ అకాడమీ ఎంపికైంది. ఈనెల 7, 8 తేదీలలో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనబోవు ఉన్నతి డాన్స్ అకాడమీ సభ్యులు, డైరెక్టర్లు పి బి ఎల్ కే. ప్రసాద్, శర్మ లను ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పద్మ ప్రకాష్, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్ అభినందించారు.

రాష్ట్ర భవిష్యత్తు బాబుతోనే సాధ్యం

- రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యపడు తుందని తెలుగుదేశం నాయకులు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోర గోవిందరావు అన్నారు. శనివారం మెట్టక్కివలసలో బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ అనే ఆవేశంపై టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఒక్క ఛాన్స్ అని ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల వారిని వైసిపి అనగ దొక్కిందని విమ ర్శించారు. టీడీపీకి మద్దతు అందించాలని కోరారు. ఇంటింటికి తిరిగి టిడిపి అనుసరించే విధానాలను వివరించా రు. చంద్రబాబు నాయుడు పిలుపుతో వైసీపీ గుండెల్లో వణుకు పుట్టిందని విమర్శించారు. పార్టీ అధికారంలో వచ్చిన తరువాత ప్రతి లబ్ధిదారునికి ఎంత మొత్తం లబ్ధి చేకూరుతుందో వివరించారు. నాగళ్ళ మురళి, తంగి గురయ్యా, నాగరాజు, షేక్ మాలిక్, గోపి, రమణ, చిరంజీవి టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి అధికారంలోకి వస్తా

రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి అధికారంలోకి వస్తామని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం మర్రిపాడు గ్రామంలో పార్టీలో చేరికలు సందర్భంగా అచ్చంనాయుడు మర్రిపాడు భావనపాడు దేవునల్తాడ పంచాయతీలు ఐదేళ్ల కాలంలో అభివృద్ధిలో వెనుకబడి పోయావని 2014 నుండి 2019 వరకు టిడిపి చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రాంతం ఎటువంటి అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 709 హామీలు ఇచ్చారని, ఇప్పుడు కేవలం 73 హామీలు మాత్రమే అమలు చేశారని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు తన అధికారం వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం చేస్తామని, ఈ మద్యం పైన 40,000 కోట్లు సీఎం సంపాదించుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఐదేళ్ల కాలంలో వంశధార చుక్క నీరు కూడా ఈ ప్రాంతాలకు రాలేదని ఆయన చెప్పారు. సీఎం జగన్ అధికారం వచ్చిన తర్వాత తల్లికి చెల్లిని మరిచిన ఘనత ఆయనకే దక్కిందని, ఎన్నడూ లేనివిధంగా ఈ రాష్ట్రంలో రాజకీయ నాయకులు బదిలీలు జరగడం సిగ్గుచేటని ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఇతర జిల్లాలకు బదిలీ చేస్తున్నారని, ఏ రాష్ట్రంలో ఇటువంటి సంస్కృతి లేదని ఆయన సైకో పాలనకి ఇదే నిదర్శనమని ఆయన విమర్శించారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు బాగుండాలంటే మళ్లీ రామరాజ్యం రావాలని, అప్పుడే నిజమైన పాలన ఈ రాష్ట్రంలో ఉంటుందని, ఇసుక నుండి భూ కబ్జాల వరకు ఈ ప్రభుత్వంలో కొనసాగుతుందని, అటువంటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు కోరారు.

రూ.3వేలు పెంపు పెన్షన్ పంపిణీ



విశాలాంధ్ర-జలుమూరు : ప్రజల కష్టాలు తెలుసుకుని ప్రజల బాగోగులు చూసే మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మళ్లీ మనం అందరం గెలిపించుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జలుమూరు మండలంలో వైయస్సార్ పెన్షన్ కానుక, ఇకపై నుండి రూ.3 వేలుకి పెంపు ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 3000 రూపాయలు పెన్షన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని.. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగన్నాధపురంలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర - సారవకోట/ జలుమూరు: మండలం, రామకృష్ణాపురం సచివాలయం పరిధి కరడిసింగి జగన్నాధపురం, కూర్మనాధపురం, గ్రామాల్లో శనివారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరుగు తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ మరియు నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య, మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రానికి విరాళాలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట సమీపంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం ఆవరణలో మల్లారెడ్డి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం నిర్మితమవుతున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణం కొరకు శనివారం పలు పాఠశాలల విద్యార్థులు నగదు విరాళాలను సంస్థ నిర్వాహకులు గుల్ల మోహన్‌కు అందజేశారు. ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 13,700 రూపాయలు, కవిటి మండలం మాణిక్యపురం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 10వేల రూపాయల విరాళాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మిల్లర్లా... దళారులా...?

- మిలర్లపై చర్యలు తీసుకోవాలి
- పలాస మండల సమావేశంలో సభ్యులు డిమాండ్

విశాలాంధ్ర-పలాస : రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని తేమ శాతం పేరుతో రెండు నుంచి ఐదు కేజీలు వరకు అదనంగా ధాన్యాన్ని లాక్కుంటున్నారు వీరు మిల్లర్లా... దళారులా... అంటూ ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ, పెదంచల సర్పంచ్ వరిశ రామారావు మాట్లాడుతూ ఈ ఏడాది పంటలు పండక సకాలంలో వర్షాలు కురవక సాగునీరు అందక పంటలు నాశనమైందని, మరో వైపు మిల్లర్లు రైతుల నుంచి ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నరని, ధాన్యాన్ని మిల్లర్లు తీసుకు వెళుతుంటే రోజుల తరబడి బస్తాలను అన్‌లోడ్ చేయకపోవడంతో అదనంగా ట్రాక్టర్లుకు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని దీనిపై రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీని పై వ్యవసాయ శాఖ ఎఒ. పోలారావు, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని, అదనంగా ధాన్యాన్ని మిల్లర్లు తీసుకుంటే మా దృష్టికి తీసుకు వస్తే తప్పని సరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ మండల సమావేశానికి హౌసింగ్ ఎఇ హాజరు కావడం లేదని, అయినా హౌసింగ్ ఎఇ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బొడ్డపాడు సర్పంచ్ తామడ మధన్ అధికారులను ప్రశ్నించారు. హౌసింగ్ ఎఇ వచ్చే వరకు సమీక్ష చేయవద్దని సభ్యులు స్పష్టం చేశారు. తర్లకోట సర్పంచ్ కొర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీలో ముగ్గురు ఆశావర్కర్లు ఉన్న ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నారని, మరో ఆశావర్కర్ పనిచేయడం లేదని చెబుతున్న ఆమెపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రెంటికోట వైద్యాధికారి సునిల్ కుమార్‌ను నిలదీశారు. ఉద్దాన ప్రాంతంలో జీడి, కొబ్బరి, ఉద్యానవన పంటలకు సంబంధించి మొక్కలు పంపిణీ చేయాలని, అందుకు నర్సరీ ఏర్పాటు చేయాలని బొడ్డపాడు సర్పంచ్ తామడ మధన్ ఎస్ఆర్ఈజిఎస్ అధికారులను కోరారు. పలాస తహశీల్దార్ ఎల్ మధుసూదనరావు మాట్లాడుతూ రీ సర్వే చేస్తున్న గ్రామాల్లో ఇంకా సమస్యలు వస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలమేరకు మరళ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా భూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ రమేష్‌నాయుడు, జెడ్పీటీసీ మచ్చ రత్నలమ్మ, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అరాచక పాలనకు స్వస్తి పలకాలి : మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

విశాలాంధ్ర-అరసవల్లి : అరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, ప్రభుత్వ భూములు అన్నవి కబ్జాకు గురి అవుతున్నాయని అన్నారు. రానున్న కాలంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ మ్యానిఫెస్టో రూపొందించామని సూపర్ సిక్స్ పేరిట రూపుదిద్దుకున్న ఈ ఎన్నికల ప్రణాళికలో ఆడబిడ్డ నిధి కింద పద్దెనిమిదేళ్ల పై బడిన మహిళలకు 1500చొప్పున పదివేల రూపాయలు చెల్లిస్తామని, తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎందరు చదువుకున్న పిల్లలుంటే అందరికీ పదిహేను వేలు చొప్పున చెల్లిస్తామని తెలిపారు. ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. రైతుకు పెట్టుబడి సాయం కింద ఇరవై వేలు ఇస్తామని, ప్రతి ఇంటికీ తాగునీరు, ట్యాప్ కనెక్షన్ ఇస్తామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల రూపాయల లబ్ది చేకూరుస్తామని, రానున్న కాలంలో పేదల ఉన్నతే ధ్యేయంగా పరిపాలన సాగిస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదని బీసీల బాగును పట్టించుకోలేదని విమర్శించారు. బీసీలు బలహీనులు కాదు బలవంతులు అన్నదే మా నినాదం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి సింతూ సుధాకర్, జిల్లా టీడిపి అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, రూరల్ మండలం తెలుగుదేశం అధ్యక్షుడు సీర రమణయ్య,గార మండలం తెలుగుదేశం అధ్యక్షుడు లోపింటి రాధాకృష్ణ రెడ్డి,రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు బలగ చెంగలరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి అరవల రవీంద్ర,జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పొట్నూరు కృష్ణమూర్తి, గార మండలం ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, ఉపాధ్యక్షులు వెలమల శ్రీనివాస్, జిల్లా బీసీ అధ్యక్షులు గేదెల శ్యామలరావు, టీడీపి నాయకులు సురాల పాపారావు, జిల్లా బిసి సోషల్ మీడియా బుక్క యుగంధర్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా తెరవాలి

విశాలాంధ్ర-పలాస : అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా తెరిచి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ సచివాలయం ఉద్యోగులకు ఆదేశించారు.శనివారం పలాస మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తల స్థానంలో నియమించిన సచివాలయం ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల పై ఆగ్రహంగా ఉందని, ఎస్మా ప్రయోగం చేసిందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు నుంచి సరఫరా అవుతున్న పౌష్టికాహారం సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. సమయ పాలన పాటించాలన్నారు. పౌష్టికాహారం పంపిణీ ఏలా చేయాలో ఐసిడిఎస్ యాక్టింగ్ సూపర్వైజర్ అవగాహన కల్పించారు. సమావేశంలో ఐసిడిఎస్ యాక్టింగ్ సూపర్వైజర్లు దానమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

డా.బిఆర్ఏయూ ఎఫ్ఏసి రిజిస్ట్రార్‌గా ఆచార్య అడ్డయ్య

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఎఫ్ఏసి రిజిస్ట్రార్‌గా 'వర్శిటీ సీనియర్ అధ్యాపకులు ఆచార్య బి. అడ్డయ్య శనివారం నియమితులయ్యారు. ఈనెల ఒకటో తేదీన ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన అడ్డయ్యకు ఫుల్ ఎడిషనల్ చార్జి బాధ్యతలు అప్పగిస్తూ వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య నిమ్మ వెంకటరావు శనివారం ఆదేశాలు జారీ చేశారు.

శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-జలుమూరు : జలుమూరు మండలం వెంకటాపురం సచివాలయ పరిధిలోని రామచంద్రాపురంలో శనివారం సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అర్హులైన శిశువులకు వయస్సును అనుసరించి వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాలు వేశారు. వెంకటాపురం సచివాలయ సీహెచ్ రమ్య, సచివాలయ ఏఎన్ఎం నాగమణి, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలైన దిగుబడులు

విశాలాంధ్ర-సోంపేట : సేంద్రీయ పద్ధతిలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయం ద్వారా మేలైన దిగుబడులు సాధ్యమని మండల యాంకర్ కుమారి పేర్కొన్నారు. ఈ మండలం పలాసపురంలో పి.కృష్ణవేణికి చెందిన 15 సెంట్ల స్థలంలో ఎటిఎం మోడల్‌లో వివిధ రకాల జాతులకు చెందిన కూరగాయల సాగుకు తగు ఏర్పాట్లును శనివారం చేపట్టారు. దీని ద్వారా 365 రోజులు పాటు దిగుబడులు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి, జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన వాతావరణంలోని మహిళా సాధికారత

- సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఆరోగ్యకరమైన వాతావరణంతోనే మహిళా సాధికారత సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సన్యాసి నాయుడు అన్నారు. శ్రీశివాని ఇంజనీరింగ్ కళాశాల చిలకపాలెంలో శనివారం లింగ వివక్ష యాంటీ ర్యాగింగ్ అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ర్యాగింగ్ అనేది నేరమని విద్యార్థులు స్నేహపూర్ వాతావరణంలో చదువుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలకు ప్రజలకు వివరించాలన్నారు చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది ఆర్ ఇందిరా ప్రసాద్ సామాజిక కార్యకర్త మంత్రి వెంకటస్వామి అధ్యాపకులు కే మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని మాణిక్యపురం గ్రామ పంచాయితీలో పెంచిన 3వేల రూపాయల పింఛను పంపిణీ ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పింఛను మొత్తాన్ని నామమాత్రంగా చెల్లించిందన్నారు. వైకాపా ప్రభుత్వం పెద్దమొత్తంలో పింఛను అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు, సర్పంచ్ ప్రతినిధి దేవరాజ్ సాహు,ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్,మాజీ ఎంపీపీ పిఎం తిలక్, వైఎస్ఆర్సిపి నాయకులు, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో... మండలంలోని జగతి గ్రామపంచాయతీ పరిధిలో పెంచిన 3000 రూపాయలు పింఛన్లు స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గడిచిన నాలుగున్నరెళ్లలో పేదలకు సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భుషరాజు, సచివాలయం కన్వీనర్లు భావన రవి, పొల్లాయి మన్మధరావు, దిక్కల బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ లోకనాథం, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల బాధలు వర్ణాతీతం

రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రంలో కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఈ రాష్ట్రంలో ఉన్నారని వారి పడుతున్న బాధలు వర్ణతీతమని రోజంతా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కూడా కష్టమైనటువంటి పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టిఎన్టియుసి ఆధ్వర్యంలో టిఎన్టియుసి అధ్యక్షులు గొట్టిపాటి రఘురామ్ రాజు చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్రను శనివారం రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చైతన్య యాత్ర టెక్కలి నుండి ప్రారంభమై 26 రోజులపాటు 92 నియోజకవర్గాల్లో పర్యటన చేసి ప్రతి నియోజకవర్గంలోనూ కార్మికులతో సమావేశమై వారి కష్టాలు బాధలు తెలుసుకొని రేపు పార్టీ మ్యానిఫెస్టోలో ఈ సమస్యలన్నీ పెట్టి పరిష్కరించడానికి ఒక అవకాశం దొరుకుతుందని ప్రతి ఒక్క కార్మికుడు ఆలోచించవలసిందిగా కోరుతున్నామన్నారు. రెండు సంవత్సరాలు కార్మిక శాఖ మంత్రిగా చేశాను కాబట్టి కార్మికుల యొక్క కష్టాలు తెలుసునని అంతవరకు కార్మిక శాఖ అనేది ఒకటి ఉందని ప్రజలకు తెలియదని అన్నారు. అనంతరం టెక్కలి ఇందిరమ్మ జంక్షన్ నుండి కార్మిక చైతన్య బస్సు యాత్రను ప్రారంభించారు. వీరితోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, నియోజవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

విశ్రాంత డి.ఎస్.పి, ఎస్‌వివి ప్రసాద్‌రావు

విశాలాంధ్ర-కవిటి : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు అన్నారు.ఈ మేరకు శనివారం కవిటి గ్రామంలో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విశ్రాంత డి.ఎస్.పి ఎస్ వి వి ప్రసాదరావు తోపాటు మిత్రబృందం కొన్ని వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు, వెంకటరమణ లక్ష పదివేల రూపాయలు నగదును ఆలయ నిర్మాణానికి వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి పి రెడ్డి, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఒంటికాలుపై గోవిందా నామస్మరణతో అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీ సిబ్బంది ఒంటి కాలుపై గోవిందా నామస్మరణతో శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోవిందా నామా లతో స్మరిస్తూ, ఒంటికాలుపై నిరసన తెలిపారు. మండలకేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీల ధర్నా 26వ రోజు కొనసాగింది రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కొరకు అంగన్వాడీల ధర్నాలు 26వ రోజుకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం తమ నిరసనలకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 2ను తీసుకువచ్చిందని, వెంటనే జీవో నెంబర్ 2ను రద్దు చేయాలని, తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు తమ పోరాటం ఆగదని, కనీస వేతనం, గ్రాట్యూటీ, వయోపరిమితి తదితర 11 రకాల డిమాండ్లను నెరవేర్చాలని యూనియన్ నాయకురాలు దుంపల సుదర్శన తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు విధుల్లో చేరబోమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

1273 పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో చౌదరికొత్తూరు, కురదు, కోటబొమ్మాళి, విశ్వనాథపురం, జగన్నాథపురం, నారాయణ పురం, బమ్మిడిపేట, పెద్దబమ్మిడి, మహదేవ పురం,, మాసాహెబ్‌పేట, కూర్మనాథపురం, గంగుపేట, నారాయణవలస తదితర గ్రామాలలో శనివారం 1273పశువులకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకాలను వేయటం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనసరిగా వేయించుకోవాలని సూచించారు. నాలుగుమాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు పశువులకు వేసుకోవచ్చునని, మూడు మాసాలు లోపల దూడలకి , అనారోగ్య పశువులకు, నిండు చూడుతో ఉన్న పశువులకు వేయకూడదని తెలిపారు. అలాగే చల్లని వాతావరణంలో అనగా ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్ళకూడదని పాడి రైతులకు వివరించారు. 103-106 డిగ్రీల జ్వరం, నోటి నుండి చొంగ కారడం, నోటిలో పుండ్లు ఏర్పడటం, కాలి గుంట్లు, కాళ్ళ డెక్కలులో పుండ్లు, ఆకలి మందగించటం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటివి గాలికుంటు వ్యాధి లక్షణములని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రజ్ఞచైతన్య, పశువైద్య సిబ్బంది కుటికుప్పల ముకుందరావు, బలరాం, బాలయ్య, శోభ నారాయణరావు, పద్మ, జ్యోతి, మహేష్, ధర్మారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతారాముల అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట : ఈనెల 22వ తేదీన అయోధ్యలో నూతనంగా నిర్మాణమవుతున్న శ్రీరామ మందిరం గర్భగుడిలో నూతన బాల రాముని విగ్రహంకు ప్రాణ ప్రతిష్ట నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శ్రీ సీతారాముల వారి అక్షింతలు దేశంలోని హిందూ బంధువుల ఇంటికి చేర్చాలన్న ధృఢనిశ్చయంతో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు నేడు పట్టణంలో న్యూ స్టేట్ బ్యాంక్ వీధిలో ఇంటింటికీ వెళ్ళి అక్షింతలు అందచేశారు. అలాగే 22వ తేదీ ఉదయం 11గంటల నుండి 1.00గంట వరకూ మీకు దగ్గరలో వున్న దేవాలయంలో చుట్టుప్రక్కల వున్న రామభక్తులతో కలిసి, భజనలు-కీర్తనలు నిర్వహించాలని విహెచ్‌పి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ విహెచ్‌పి మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్ప దానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం మహాదానమని, గొప్ప దానమని, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ టీ మణికంత అన్నారు. స్థానిక బలగ రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో సుమారు 180 మంది రోగులకు, వారి సహాయకులకు బ్లడ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కిల్లారి వెంకటరమణ తనయుడు యోక్షిత్ జన్మదినం సందర్భంగా, శనివారం అన్నదాన వితరణ చేశారన్నారు. అనంతరం కిల్లారి వెంకటరమణ మాట్లాడుతూ తన కుమారుడు జన్మదినం సందర్భంగా సేవ చేయాలనే ఆలోచనతో, అన్నదాన వితరణ చేశానని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాన నిస్సహాయులకు అండగా నిలవాలన్నారు. అలాగే కొన్ని పార్టీలలో మిగిలిన ఆహారాన్ని వృధాగా పడేస్తున్నారని, అలా కాకుండా ఆహారాన్ని కొన్ని స్వచ్ఛంద సంస్థలకు, లేదా న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ యాజమాన్యానికి తెలియజేస్తే వారు నేరుగా వచ్చి నిరుపేదలకు అందిస్తారని డాక్టర్ టీ మణికంత రావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ టీ. మణికంత రావు, అసిస్టెంట్ మేనేజర్ వెంకటరమణ, టెక్నీషియన్ శివకుమార్, జేసిఐ శ్రీకాకుళం ప్రెసిడెంట్ కూన. అనిల్ కుమార్ ట్రెజరర్ మధు, వైస్ ప్రెసిడెంట్ ఉర్లం శివతేజ, పీఆర్వో కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్ర బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని పాతపట్నం నియోజక వర్గఎమ్మెల్యే రెడ్డి శాంతి పింఛన్ దారులతో అన్నారు. శనివారం మండలంలోని గొట్ట లక్ష్మి పురం గ్రామంలో 50 రూపాయలు పెంపుతో రూ.3వేలుకు పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని పింఛన్ దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ బడుగు బలహీన ప్రజలకు మేలు చేయడానికే జగనన్న ముఖ్య మంత్రి అయ్యారని భారత దేశంలో నే నెంబర్ 1 ముఖ్యమంత్రి స్థానం పొందరిని హామీలుఅన్ని శతశాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు సిపారసు చేసిన వారికే పింఛన్లు అందేవని, మా వైస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలందరూ సమానమే మా నాయకులు, మా కార్యకర్తలు కూడా సిపారసులు ఏమిచేయకుండా అర్హత ఉంటేచాలు సచివాలయంలో నమోదు చేసుకుంటే సంక్షేమ పథకాలన్నీ అందిస్తున్న ప్రభుత్వం వైస్సార్సీపీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పిలుపు నిచ్చారు, రానున్న కొద్దిరోజుల్లో పాత పట్నం నియోజకవర్గంలో మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. అత్యధిక మెజారిటీతో గెలిపించి దీవెనలు అందజేయాలని ప్రజలకు ఎమ్మెల్యే శాంతి పిలుపునిచ్చారు. మేమంతా మీవెంటే నడచి మిమ్మల్ని గెలిపించిసీఎం జగనన్న ఋణం తీర్చుకుంటామని పింఛనుదారులు ఎమ్మెల్యేకు మాటిచ్చారు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, యూత్ ప్రెసిడెంట్ చక్కబాలకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, ఎంపీడీఓ బి.శైలజ, ఈఓ పి ఆర్డీ నాగమణి, సర్పంచ్‌లు వంజరాపు, జ్యోతి, పి.నీలమోహన్‌రావు, వి.చిరంజీవి, ధర్మాన దనంజయ్ రావు, పొట్నూరు సింహచలం, వైస్సార్సీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహణకు విద్యార్థులు వినతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డిగ్రీ కోర్సులకు స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని పలువురు విద్యార్థులు డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంకు కోరారు. డా. బిఆర్ఏయూ శనివారం నిర్వహించిన 'డయల్ యువర్ యూనివర్సిటీ' ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమానికి పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ఫోన్ చేసి స్పెషల్ డ్రైవ్ పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలు, తమకు అవసరమైన అకడమిక్ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. డిగ్రీలో ఒక సబ్జెక్టు తప్పి ఉపాధి అవకాశాలు పొందకుండా పోతున్నామని ఆయా విద్యార్థులు తెలియజేస్తూ ఈ ఏడాది స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని కోరారు.ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య బి. అడ్డయ్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రాజశేఖరరావు, బిసిడిఈ కోఆర్డినేటర్ అజయ్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-మందస : టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని పలాస నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ గౌతు శిరీషా అన్నారు. శనివారం బాహడపల్లిలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో బొడ్డు జగన్నాథం, బొడ్డు వాసు, బొడ్డు కూర్మారావు, బొడ్డు సాయి, సందేశ్, బొడ్డు హరిక్రిష్ణ, బొడ్డు కాములమ్మ, సాలిన వెంకయ్య, సాలిన మాధవరావు, సాలిన జగన్నాయకులు, సాలిన జానికిరావు, కోట నీలకంఠం, కె.వల్లభరావు, కె.తాతారావు, అందాల గిరిలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కిరాణా వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పంచాయితీ కార్యాలయంలో ప్రతీ ఏడాది విధులు నిర్వహిస్తున్న 150మంది పారిశుద్ధ్య కార్మికులకు గతంలో లే విధంగా శనివారం కిరాణా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని, కిరాణా వస్తువులైన బట్టలు, సబ్బులు, చెప్పులు, బట్టల సబ్బులు, కొబ్బరినూనె, వంటనూనె, కందిపప్పు, గోధుమపిండి, బెల్లంలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, సుడా ఛైర్మన్ ప్రతినిధి, కె.సిహెచ్.బి.గుప్తా, వార్డు మెంబర్లు, రఘుపాత్రుని శ్రీధర్, పొట్నూరు కృష్ణప్రసాద్, పంచాయితీ ఈవో, సవర చిన్నారావు, సీనియర్ అసిస్టెంట్, మురళి, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్ష వైఎస్సార్ భీమా అందజేత

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు రూ.1లక్ష వైఎస్సార్ భీమా చెక్కును అందచేశారు. పట్టణంలో గాంధీనగర్-1వ వీధికి చెందిన పొట్నూరు మన్మధరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని భార్య, రోజారాణికి శనివారం పంచాయితీ కార్యాలయంలో చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డ్ మెంబర్లు, కెసిహెచ్.బి.గుప్తా, ఇప్పిలి నీలంరాజు, బంకుపల్లి లోకనాధశర్మ, ఎంపిటిసి, నాగవంశం శ్రీనివాసరావు, వైసిపి ప్రతినిధి, బోయిన బాలకృష్ణ, పంచాయితీ ఈవో, సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మార్పు బాలకృష్ణమ్మ సేవలు అజరామరం

విశాలాంధ్ర-కవిటి : ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ సేవలు అజరామరం అని మార్పు బాలకృష్ణమ్మ 11వ వర్ధంతి సభలో వక్తలు కొనియాడారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. బాలకృష్ణమ్మ ఉద్యమ స్ఫూర్తి ఉపాధ్యాయ లోకం కొనసాగించాలని, హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలు నిర్వహించాలని రాష్ట్ర ఏపీటీఎఫ్ కౌన్సిలర్ సుమలత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ మొగిలివురీ డిల్లేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ సభ్యులు మొగ్గి గోపి, జిల్లా కార్యదర్శి బల్ల.ధర్మా రావు,మండల గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రంగారావు, మండల అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, కార్యదర్శి శమళ్ళ రాజబాబు, వంశీ, భార్గవ్, శ్రీధర్, రాంబాబు, చలపతి, రవి, శ్రీకాంత్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ ఉద్యమ నేత 'మార్పు' వర్ధంతి

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో సత్యవరం గ్రామంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ ఉద్యమ నేత మార్పు బాలకృష్ణమ్మ 11వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకులా రత్నమాల బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏపిటీఎఫ్-1938, ప్రధాన కార్యదర్శి, బి.కేశవరావు మాట్లాడుతూ మన జిల్లా వాసి అయిన బాలకృష్ణమ్మ 1968వ సంవత్సరంలో లోకల్ ఫండ్ ఆడిట& నియంత్రణలో ప్రభుత్వం ప్రత్యేక ఖాతాలు తెరిచేటట్లు చేశారన్నారు. అలాగే చెన్నుపాటి లక్ష్మయ్య మరణం తర్వాత 1969లో రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1974నుండి శాసనమండలి రద్దు అయ్యేవరకూ 11సంవత్సరాలు ఉత్తర సర్కారు జిల్లాల నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను మళ్ళీ తెరవాలి

విశాలాంధ్ర-మందస : గిరిజన గ్రామాలలో మూతపడిన పాఠశాలను మళ్ళీ తెరవాలని జనసేన నాయకులు కోరారు. ఈమేరకు శనివారం సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా.జయప్రకాశ్‌కు జనసేన సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, కోన కృష్ణారావు, దిలీప్ కుమార్ పాణిగ్రహి, దినేష్, హరీష్ శ్రీకాంత్ లు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలను పున:ప్రారంభించి గిరిజన బాలలకు వసతి సౌకర్యం కూడా కల్పించి పాఠశాల విద్య అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. గిరిజన గ్రామాల్లో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని తల్లితండ్రులకు భారమవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు మందస మండల గిరిజన గ్రామాల్లో మూసివేసిన పాఠశాలల జాబితాను చిన్న పిల్లల విద్య కోసం చేసిన ప్రాజెక్టు అభినందనీయమన్నారు. గ్రామాల్లో బడి ఈడు పిల్లలు 25 నుంచి 50 వరకు ఉన్నారని, గ్రామాల్లో పాఠశాలలను ఏర్పాటు చేయకపోవడంతో ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు వెళ్లి చదవలసి వస్తుంది అని వారు బాధను వ్యక్తం చేశారు, కొన్ని గిరిజన గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం, వర్షాకాలంలో మార్గమధ్యంలోని వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపవడంలేదని దీంతో పిల్లలు ఇళ్ల వద్ద ఆడుకుంటూ, పశువులను కాస్తూ కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. తమ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందించలేదని గిరిజన గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గ్రామంలో కనీసం ప్రత్యామ్నాయ పాఠశాల అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కొత్తూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు మండల న్యాయసేవా సంఘం ఇంచార్జ్ మరియు చైర్పర్సన్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. మణి ఆదేశాల మేరకు కొత్తూరు మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్తూరు మండల కేంద్రంలో మహర్షి విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఆ. ఆన్లైన్ లో జరుగుతున్న మోసాలు గురించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి, బాల్య వివాహాలు చేసుకోవటమే కాకుండా చేయటం కూడా నేరమని వీటి పై పూర్తిగా వివరించి వారికి అవగాహన కలిగించి విద్యార్థులు ఎలా నేటి సమాజంలో మెలగాలో కొత్తూరు ఎస్ఐ అహమ్మద్ తెలిపారు. అనంతరం కొత్తూరు మండల న్యాయ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఫోక్సో చట్టం గురించి, సెల్ ఫోన్లు వాడటం వలన ఉపయోగాలు-అనార్థాలు గురించి, మత్తు పదార్థాలు గురించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి, ట్రాఫిక్ నిబంధనలతో పాటు పలు న్యాయ పరమైన అంశాలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ సూపర్డెంట్ టి.నూకరాజు, కోర్ట్ సిబ్బంది జి.శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్, కె.సాయిరాం జూనియర్ అసిస్టెంట్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రాడ రాజు, న్యాయ వాదులు జి. ఫల్గుణరావు, దర్మారావు, ప్రసాద్‌తో పాటు విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ళు పెంపకంతో మహిళలకు అదనపు ఆదాయం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో పెరటి కోళ్ళు పెంపకం ద్వారా స్వయం శక్తి సంఘాల మహిళలకు అదుపు ఆదాయం చేకూరుతుందని లబ్ధిదారులందరూ పెరటి కోళ్ల పెంపకాన్ని సద్వినియోవరుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వెలుగు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఈ పెరటి కోళ్ల యూనిట్లను పంపిణీ చేశారు. వైయస్సార్ ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి పాటుపడుతుందని.. మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ఫైలేరియా రక్తపూతల సేకరణ

విశాలాంధ్ర-పోలాకి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల గ్రామాలు వార్డులలో ఇంటింటా రక్తపూతల సేకరణ కార్యక్రమం జరిగినట్లు డాక్టర్ పొందూరు చందన్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. నరసన్నపేట 4వ వీధిగల శివనగర్ కాలనీ వీరన్నయుడు కాలనీలలో గుప్పెడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినట్లు చెప్పారు. విధిగా రక్త పూతల పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్న రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎం శాంతి కుమారి సహాయకులు బి.రామకృష్ణ రవికుమార్ మోహన్ ఆశా వర్కర్లు కళ్యాణి లక్ష్మిలు పాల్గొన్నారు.

ఉప్పలాంలో పెంచిన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం ఉప్పలాం గ్రామంలో శనివారం కొత్తగా పెంచిన 3వేల రూపాయల పింఛన్లను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో సంబరంగా పంపిణీ చేపట్టారు. పంచాయతీలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు 3వేల రూపాయలు చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన ఇదొక విప్లవాత్మక సంక్షేమ పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టి మాధవరావు, మైలపల్లి రాజు, శిలగాన భాస్కరరావు, సూరాడ పాపారావు, ధర్మారావు, లోకనాథం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పెంపుతో జీవితాల్లో కొత్త వెలుగులు

- మేజరు పంచాయతీ సర్పంచ్ సంజీవరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వృద్ధులు, వికలాంగులు, వితంతవుల జీవితాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి కొత్తవెలుగు నింపారని కొటబొమ్మాళి మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. శనివారం పంచాయతీ పరిధిలోగల మంచాలపేట గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు రూ. 2750 నుంచి రూ. 3వేలకు పెంచారన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇంత పెద్దఎత్తున పింఛన్లు, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి గడపవద్దకే అందిస్తున్నారన్నారు. ప్రతీ వైసీపీ నాయకుడు, కార్యకర్త గర్వపడేలా జగనన్న పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపాన బాలక్రిష్ణ, వార్డు మెంబర్ పంచిరెడ్డి కృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావేటి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

బెంతు ఒరియాలకు న్యాయం చేయాలి

- విశ్రాంత డిఎస్పి ప్రసాదరావు సంఘీభావం

విశాలాంధ్ర-కవిటీ: బెంతు ఒరియా సామాజిక వర్గానికి న్యాయం చేయాలని బెంతు ఒరియా సామాజిక వర్గ నాయకులు మండల కేంద్రమైన కవిటిలో రిలే నిరాహార దీక్ష గత కొద్దిరోజులుగా చేపడుతున్నారు.ఈ రిలే నిరాహార దీక్షకు విశ్రాంత డిఎస్పి ఎస్‌వివి ప్రసాద్‌రావు తన సంఘభావం తెలియజేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద బెంతు ఒరియా నాయకులు దేవరాజ్ సాహూ, సంతోష్‌తో కలిసి తన సంఘీభావాన్ని వ్యక్తపరిచారు.దీర్ఘకాలికంగా వెంటాడుతున్న బెంతు ఒరియా కుల ధృవీకరణ పత్రాల సమస్యను పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్,జే లోకనాథం, కోటేశ్వరరావు,బివి రెడ్డి,బెంతు ఒరియా సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కవిటీ: మండలంలోని మడియార పుట్టుగ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు పట్ల అవగాహన కల్పించడంతో పాటు, భోగి, సంక్రాంతి, కనుమల విశిష్టతను విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా రకరకాల రంగవల్లికలను గీస్తూ, భోగి మంటలు వేసి ఆనందంగా గడిపారు.విద్యార్థులకు సాంప్రదాయకమైన వస్త్రధారణ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.వెంకటేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రామ జన్మభూమి అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయం వద్ద అయోధ్య శ్రీరామచంద్రమూర్తి అక్షింతలు పంపిణీ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మహిళలు, శ్రీరామ భక్తులు స్వచ్ఛందంగా వచ్చి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.జై శ్రీరామ్ అంటూ శ్రీరామ జన్మభూమి అక్షింతల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టి శ్రీరామ పూజిత అక్షతలు ఇంటింటికి వంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయోధ్యరామాలయ ఫోటోలను వాటి ప్రాధాన్యత తెలిసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, ఆలయ ధర్మకర్తలు పొందల కుమారి కృష్ణారావు, వివీఎస్ రాంబాబు,పి అనసూయమ్మ,గ్రామస్తులు పి జానకి రామయ్య, బార్ల జగన్నాథం,బి మోహనరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే కదలి రావాలి : రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : నాలుగన్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికి రాష్ట్రాన్ని జగన్ పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం అందరి బాధ్యత రా కదలి రా.. కార్యక్రమం ద్వారా చైతన్యపరచాలని ప్రజలను కోరారు దీని ద్వారా సైకో జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశాడో వివరించాలని విజ్ఞప్తి చేసారు. కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలకు విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడని, మహిళల మాన ప్రాణాలకు వైసీపీ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారని, ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా ద్వితీయ శ్రేణి నాయకులు కబ్జాలు చేస్తున్నారని రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ గాడితప్పిందన్నారు. దీన్ని సరిచేయాలంటే చంద్రబాబు సీఎం కావాలి అని అన్నారు. నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా... అంటూ ఇచ్చిన పిలుపునకు యావత్ ఆంధ్రవని జేజేలు కొట్టిందని ఇప్పుడు ఆ నినాదంతోనే దూసుకెళ్లేలా తెలుగుదేశం పార్టీ కార్యాచరణ రూపొందించి ఈ నెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ల పైబడిన మహిళలకు 'అడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున

ఏడాదికి రూ.18 వేలు. తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. యువగళం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు అన్నదాత పథకంతో రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలు ఇంటింటికీ నీరు అనే హామీతో ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు, ట్యాప్ కనెక్షన్ తో అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం తెచ్చి అండగా నిలవడంతో పాటు టిడిపి పథకాల ద్వారా ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ. లక్షన్నర లబ్ధి జరుగుతుందని అన్నారు. వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టీడీపీ 'జయహెూ బీసీ'తో ప్రజల ముందుకు వచ్చిందని, బీసీలు బలహీనులు కాదు.. బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అని ఆమె తెలియజేశారు. లక్షల మందిని నాయకులుగా తయారుచేసిన పార్టీ, బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశమన్నారు. వైసీపీ పాలనలో దాదాపు 52.5% ఉన్న బీసీలు, మైనారిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురైయ్యారని, 650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 43 మందికి పైగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగాయని, బీసీలకు ఇచ్చిన వాగ్దానాలలో బీసీ కమీషన్, సబ్ ప్లాన్, నామినేటెడ్ పోస్టులలో 50 శాతం, అన్ని కులాలకు కార్పొరేషన్లు, బీసీ ఉప వర్గీకరణ, ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు రూ. 75,000 కోట్లు ఖర్చు చేయడం వంటివి ఉన్నాయని అన్నారు. బీసీ కమిషన్, బీసీ ఉప వర్గీకరణలో ఎలాంటి పురోగతి లేదని గత 3 సంవత్సరాలలో, 56 కార్పొరేషన్లకు కేవలం రూ 132 కోట్లు కేటాయించారని సంక్షేమ పథకాల కోసం ఏపీలో బీసీ సబ్ ప్లాన్ నుంచి దాదాపు రూ.34,000 కోట్లు మళ్లించారని ఆరోపించారు. నామినేటెడ్ పదవులు ఎక్కువ శాతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించారని నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. వైఎస్ఆర్సీపీలో రెడ్లకు తప్ప మరే సామాజికవర్గానికి ప్రాధాన్యత లేదు. బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక వైఎస్సార్సీపీ రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నారని అన్నారు. వక్ఫ్ బోర్డుకు చెందిన 30 వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని కబ్జా చేసిన భూమి విలువ దాదాపు రూ. 40,000 నుంచి రూ.50,000 కోట్లు ఉంటుందని అన్నారు. సంక్షేమ పాఠశాలలో చదువుతున్న వందలాది మంది బీసీ విద్యార్థులు నాలుగేళ్లుగా అస్వస్థతకు గురవుతున్నా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నీరు, ఆహారం కలుషితం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదలు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వచ్చిందని కరెంట్ చార్జీలు విచ్చలవిడిగా పెంచారు, చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారు- పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి తప్ప ఎవరూ బాగుపడలేదు జగన్ సినిమా అయిపోయింది గెలిచే అవకాశం కూడా లేదు పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం జగన్‌రెడ్డి చేశారని తెలియజేశారు.

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిల మండలం బొగాబెణి సచివాలయం పరిధి బొనమాళి గ్రామానికి చెందని నల్లాన హేమలత ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబానికి ఎంపిపి పైల దేవదాసురెడ్డి శనివారం వైఎస్సార్ బీమా సహాయం కింద తక్షణ సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గనప సింహాచలం, వజ్జ మృత్యుంజయం, లడుకేశవపాత్రో, కొనవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.